## సిర్గాపూర్‌లో వాలీబాల్ క్రీడోత్సవాలు




**సిర్గాపూర్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో స్వర్గీయ మల్లికార్జున్ పాటిల్ జ్ఞాపకార్థం మల్లికార్జున్ కుమారులు మనీష్ పాటిల్, కళ్యాణ్ పాటిల్‌ల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వాలీబాల్ క్రీడోత్సవాలను ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ప్రారంభించారు. వాలీబాల్ క్రీడాకారులను ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ శెట్కార్‌లు పరిచయం చేసుకుని క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడుకోవాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేష్ చారి, నాయకులు శివాజీ పాటిల్, నందు పాటిల్, మారుతి పాటిల్, ప్రకాష్ పాటిల్, అఫ్రోజ్, మధు తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధిపై కాంగ్రెస్‌కు కరువైన శ్రద్ధ

### మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి



**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి పనులు చేపట్టడంలో శ్రద్ధ కరువైందని, డబ్బులు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కాంగ్రెస్ నాయకుల తీరుపై మండిపడ్డారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు డబ్బులు సంపాదించే ఆలోచన మానుకుని అభివృద్ధిపై దృష్టిని సారించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, మాజీ వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్ విఠల్, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షులు నగేష్‌సేట్, మాజీ ఎంపిటిసి సభ్యులు ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవార్ల మంగళసూత్రాలను భక్తులకు చూపిస్తున్న అర్చకులు

## నేత్ర పర్వంగా కోరమీసాల మల్లన్న కళ్యాణం

### తరలివచ్చిన భక్తజనం కిక్కిరిసిన ఆలయం

**కొమురవెల్లి, డిసెంబరు 29, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణాన్ని ఆదివారం తోట బావి ఆవరణలోని కళ్యాణ వేదిక వద్ద పచ్చని పందిళ్ల మధ్య వైదికుల మంత్రోచ్చారణలు, భాజా భజంత్రీలతో స్వామి వారి కళ్యాణాన్ని వెండి సింహాసనంపై నేత్ర పర్వంగా నిర్వహించారు. స్వామి వారి పట్టువస్త్రాలు తలంబ్రాలు ఆలయ అర్చకులు సమర్పించారు. స్వామి కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు తండోపతండలుగా తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగాణం, కళ్యాణ వేదిక భక్తుల రద్దీతో కిటకిటలాడింది. స్వామి వారి కళ్యాణోత్సవంతో మూడు నెలల పాటు సాగే స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. కాగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భక్తుల మధ్యలో కూర్చొని కళ్యాణాన్ని. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, వైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కాగా హుస్నాబాద్ ఏసీపీ సతీష్‌ల అధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎంపీని కలిసిన కిష్టాపూర్ బీజేపీ నాయకులు



ఎంపీ రఘునందన్‌రావుతో కిష్టాపూర్ గ్రామ బీజేపీ నాయకులు

**కొల్చారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామ బీజేపీ నాయకులు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘు నందన్ రావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి కిష్టాపూర్ గ్రామానికి చెందిన పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి పాపగారి రమేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్, కిష్టాపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు సాదుల దుర్గాప్రసాద్, ఎంబరి శేఖర్, సెక్రటరీలు వడ్ల సంతోష్, మాల్కె శ్రీశైలం, వాట్సాప్ ప్రముఖ్ సాదుల సాయిరాజు, లాభర్తీ ప్రముఖ్ నాగులాగారి దుర్గాగౌడ్, ఎంబరి శ్రీను, చల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరాధన ఉత్సవాలు



భక్తులకు ప్రవచనాలు ఇస్తున్న మాధవానంద సరస్వతి స్వామి

**కొల్చారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామ శివారులోని మదనానంద ఆశ్రమంలో ఆరాధన ఉత్సవాలు శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండవ రోజు మహా రుద్రము కంగ్టి వాస్తవ్యులు జోషి అక్షయ మహారాజ్ ప్రహ్లాద పాఖ్యానం హరికథ కాలక్షేప కార్యక్రమాన్ని చేపట్టారు. ఆశ్రమ ఆవరణలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్లచే ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి సమక్షంలో నిర్వహించారు. ఆరాధన కార్యక్రమాల్లో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డిలు పాల్గొని ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, నాయకులు బండి రమేష్, కంచర్ల నాగరాజు, పిఏసీఎస్ డైరెక్టర్ గోపిగారి దుర్గేష్ గౌడ్, కొమ్ముల రవీందర్ గౌడ్, యూత్ అధ్యక్షుడు అల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం అదుపు తప్పి పలువురికి గాయాలు

**కొల్చారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారం పోలీస్ స్టేషన్ సమీపంలో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై వెళ్తున్న టాటా ఏసి ఆటో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకుపోయింది. దీంతో పెనుప్రమాదం తృటిలో తప్పింది. ఈ సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. నర్సాపూర్ వైపు నుండి నిజాంసాగర్ వైపు వెళ్తున్న టాటా ఏసి అటో వాహనం అదుపుతప్పి పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు కిందికి దూసుకోపోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి.

## శ్రీ కేతకి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**నర్సాపూర్ డిసెంబర్ 29. ప్రభాతవార్త :** నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కేతకి భ్రమరాంబిక సహిత శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు కొత్త సంవత్సరం జనవరి 11 నుండి ప్రారంభమవుతుందని బిజెపి నాయకులు ఆలయ నిర్మాణ దాత వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కేతకి భ్రమరాంబిక సహిత శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేస్తుననటులన తెలిపారు. ఈ మేరకు ఆలయాన్ని అన్ని రకరకాల రంగులతో అలంకరించి సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ బ్రహ్మోత్సవాలకు సరిసరా గ్రామాల ప్రలజతో పాటు గ్రామస్తులు ,భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చిశ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ నిర్మాణ దాత వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ కోరారు.

# పెద్ద చెరువులో మునిగిన మా ఫ్లాట్‌లు ఇప్పించాలి

### ముంపు బాధితుల జేఏసీ చైర్మన్ చిరునామా సత్యనారాయణ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ చైర్మన్ చిరునామా సత్యనారాయణ

**అమీన్‌పూర్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ పెద్ద చెరువులో మునిగిపోయిన తమ ఫ్లాట్‌లు తమకు ఇప్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ చైర్మన్ చిరునామా సత్యనారాయణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆదివారం అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ చైర్మన్ చిరునామా సత్యనారాయణ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ శ్రీవాణి నగర్ రేణుక ఎల్లమ్మ గుడి దగ్గర నుండి బయలుదేరి హెచ్ఎంటీ స్వర్ణ పురి, దర్శన్ నగర్, పాంచజన్య, వేదిరి, చెరువు కట్ట, మున్సిపల్ ఆఫీస్, తాహశీల్దార్ కార్యాలయం, బీరంగూడ కమాన్, అశోక్ నగర్, జ్యోతి థియేటర్, అమీన్‌పూర్ మెయిన్ రోడ్ ద్వారా పెద్ద చెరువు కట్టపైన ముగించడం జరిగింది. ఈ సందర్భంగా చిరునామా సత్యనారాయణ మాట్లాడుతూ పెద్ద చెరువులో మునిగిన 5000 కుటుంబ ఆస్తుల పరిరక్షణ కొరకు అమీన్‌పూర్ వాసులు మద్ధతు, స్థానిక రాజకీయ నాయకులు మద్ధతు కోరుతూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ఈ విషయం పైన సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిలు చొరవ తీసుకోని మా జటిలమైన సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రామిరెడ్డి, సురేందర్ రెడ్డి, జేఏసీ సభ్యులు పూర్ణ చంద్రరావు, టీవీ రావు, సురేష్ చౌదరి, బ్రహ్మానందరావు, జీవ, సంజయ్, వెంకటేష్, రమేష్, విజయ్ కుమార్, రవీందర్, గంగాధర్ రాజు, సత్యనారాయణ రాజు, గణేష్, ఈశ్వర్ రావు, పరమేష్ మొత్తం 50 మంది సభ్యులు ర్యాలీలో పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కొల్చారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఏడుపాయల దర్శనానికి వెళ్తుండగా పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ దగ్గర కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘన స్వాగతం పలికిన కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మంత్రి దామోదర రాజనర్సింహకు ముందుగా పూలబొకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ రాజనర్సింహతో మాట్లాడుతూ కొల్చారం మండలంపై ప్రత్యేక దృష్టి సారించి మండల అభివృద్ధికి సహకరించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుమల మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, సుప్రభాతారావు, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, బండి రమేష్, రవీందర్ గౌడ్, భూపాల్ రెడ్డి, దుర్గేష్ గౌడ్, నర్సింలు, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శి నారాయణ

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

### -పంచాయితీ కార్యదర్శి నారాయణ

**మెదక్ రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయితీ కార్యదర్శి నారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మక్తా భూపతిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో వివరాలను పొందుపర్చారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించనుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్వే కోసం అధికారులు ఇంటికి వచ్చినప్పుడు వివరాలు అందించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రవి, పంచాయితీ సిబ్బంది రాజు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం

**నర్సాపూర్ డిసెంబర్ 29. ప్రభాతవార్త :** నర్సాపూర్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామానికి 25 వాట్స్ సామర్థం గలవిద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఎమ్మెల్యే సునితారెడ్డి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ తిరుమలాపూర్ గ్రామస్తులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుండి లోవోల్టేజీ కారణంగా గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ఈమేరకు ఈ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుండి లోవోల్టేజ్ కరెంటు వస్తుందని ఈ మేరకు నూతనంగా ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఇవానఇవలని విద్యుత్ శాఖ డీ.ఈ తో మాట్లాడి నూతన ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేయించానని ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు. ఈమేరకు నూతనంగా మంజూరైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ఈ గ్రామస్తులకు లో వోల్టేజీ సమస్య ఉండదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణ బల్దియా ఉపాధ్యక్షులు నహీమొద్దీన్, సీనియర్ నాయకులు సత్యంగౌడ్ నాయకులు రింగుల ప్రసాద్ ,విఠల్ గుప్త,వంజరి శ్రీనివాస్ ,కొండల్,శ్రీశైలంరెడ్డి,మహిపాల్ రెడ్డి,కొండల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ,సత్యనారాయణ,సాయి, సమీర్ ,సాకేత్, తదితరులు పాల్గొన్నారు..



విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునితారెడ్డి

## గోమాతను రక్షిస్తే ప్రపంచశాంతి

### -అయోధ్య రామ మందిర్ ట్రస్టు కోశాధికారి గోవింద దేవ్ మహారాజ్




మాట్లాడుతున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**అమీన్‌పూర్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** గోమాతను రక్షిస్తే ప్రపంచశాంతి లభిస్తుందని అయోధ్య రామ మందిర్ ట్రస్టు కోశాధికారి గోవింద దేవ్ మహారాజ్ తెలిపారు. ఆదివారం అమీన్‌పూర్ పట్టణ పరిధిలోని బీరంగూడ శివాలయం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి గోశాల 14వ వార్షికోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం గోమాత పూజ, శాంతి హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రాంతీయ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు గో సేవ చేయాలన్నారు. బీరంగూడ గోశాలలో సుమారు 1200 ఆవులను సంరక్షించడం అభినందనీయమన్నారు. గోశాల నిర్వాహణకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ అవసరమైన ఖర్చులను తగ్గించి గో సంరక్షణకు ఆ డబ్బులను అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యప్ప, గోదావరి అంజిరెడ్డి, ఆదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్ ,ఈర్ల రాజు, విటల్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, గోశాల చైర్మన్ సోహన్ లాల్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వేద పండితులు గౌడి చర్ల హరికృష్ణ శర్మకు డాక్టరేట్ అవార్డు ప్రధానం

**నర్సాపూర్ డిసెంబర్ 29. ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణానికి చెందిన వేద పండితులు, ఉపాధ్యాయులు, ధార్మిక సేవా తత్పరులు, రాజ పురోహితులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గౌడి చర్ల హరికృష్ణ శర్మకు శనివారం రోజు హైదరాబాదులోని ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ యూఎస్‌ఏ చైర్మన్ డాక్టర్ రమేష్ చేతుల మీదుగా గౌడి చర్ల హరికృష్ణ శర్మకు డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని ముషిరాబాద్ సిటీ కల్చర్ ఆడిటోరియంలో ఏషియన్ ఇంటర్నేషనల్ యూఎస్ ఏ స్ఫూర్తి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అకాడమీ ఆధ్వర్యంలో గౌడి చర్ల హరికృష్ణ శర్మకు శాలువాతో ఘనంగా సత్కరించి డాక్టరేట్ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ యూఎస్‌ఏ చైర్మన్ డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ గౌడి చర్ల హరికృష్ణ శర్మ ఆధునిక జ్యోతిష్యశాస్త్ర విద్యలో వేద గణితములో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ గౌడిచర్ల హరికృష్ణ శర్మ మాట్లాడుతూ తనకు గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుతో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ డాక్టరేట్ అవార్డుతో తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు.



ఏడుపాయల దుర్గా భవాని మాతను దర్శించుకుంటున్న మంత్రి దామోదర్

## ఏడుపాయల్లో భక్తుల సందడి

### వనదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి దామోదర్

**పాపన్నపేట, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కు బడిలో భాగంగా అమ్మవారికి తలనీనాలు సమర్పించి, మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ వారికి బోనాలు సమర్పించి ఒబి బియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### ఆలయంలో మంత్రి దామోదర్ ప్రత్యేక పూజలు

ఏడుపాయల వనదుర్గా భవాని మాతను ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రి దామోదర్‌ను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు మంత్రి దామోదర్‌కు ఆశీర్వచనాలు చేయగా ఆలయ సిబ్బంది శ్రీనివాస్ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. మంత్రి వెంట నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రెడ్డి, సుప్రభాతరావు తదితరులు ఉన్నారు.

## దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

**మిరుదొడ్డి, డిసెంబరు29, ప్రభాతవార్త**

బండ మల్లన్న దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం రోజున నియోజకవర్గంలోని అక్బరుపేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న బండ మల్లన్న స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని,త్వరలోనే దేవాలయాన్ని ఎండోమెంట్ (దేవాదా శాఖ)లో చేర్చేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మేన్‌తో పాటు కమిటి సభ్యులు బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యాన్ దగ్ధం



అగ్ని ప్రమాదంలో దగ్ధమైన వ్యాన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**మిరుదొడ్డి, డిసెంబరు29, ప్రభాతవార్త**

అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో గోల్కొండ పాఠశాలకు చెందిన వ్యాన్ ప్రమాదవశాత్తు కాలిపోయిందని విషయం తెలుసుకున్నా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదివారం రోజున వారి పాఠశాలకు వెళ్లి పాఠశాల యాజామాన్యాన్ని పరామర్శించారు. ఈ సందరక్భంగా ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కాలిపోయిన వ్యాన్‌ను ఆయన పరిశీలించారు.

## మల్లన్న దీవెనలతో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలి



కళ్యాణాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**కొమురవెల్లి, డిసెంబరు 29, ప్రభాతవార్త:** కొమురవెల్లి మల్లన్న దీవెనలతో రాష్ట్ర ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు సుఖ:సంతోషాలతో జీవించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం స్వామి వారి కళ్యాణాన్ని తిలకించిన అనంతరం ఆయన మాట్లాడారు. మల్లన్న కళ్యాణం సందర్భంగా అధికారుల తీరుబాగులేదన్నారు. మల్లన్న కళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలు, తలంబ్రాలు,మంత్రులు, ఎమ్మెల్యేలు సమర్పిస్తారని తెలిపారు. ప్రోటోకాల్ పాటించకపోవడం సరికాదన్నారు. అధికారులు చట్ట ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కళ్యాణ సందర్భంగా ఏర్పాట్లు మరిన్ని చేయాల్సి ఉండేదన్నారు.

### మల్లన్న దీవెనలతో అందరూ సుభిక్షంగా ఉండాలి

### మేడ్చల్ ఎమ్మెల్యే : మల్లారెడ్డి

మల్లన్న దీవెనలతో అందరూ సుభిక్షంగా ఉండాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మల్లన్న కళ్యాణంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడారు. మల్లన్న దీవెనలతో పాలు, పూలు అమ్మినా..కాలేజీలు పెట్టినా.. యూనివర్శిటీలు పెట్టి ఎంపి, మంత్రి అయినానని తెలిపారు. మల్లన్న మా కులదైవమన్నారు. ప్రతి యేటా స్వామి వారి కళ్యాణానికి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటానని తెలిపారు. స్వామి వారి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అకాంక్షించారు.



విశ్వకర్మసంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

## అంబర్‌పేట విశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, డిసెంబరు 29 ప్రభాతవార్త :** అంబర్పేట్ డివిజన్ విశ్వకర్మ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఆదివారం అంబర్‌పేటలోని ఎస్ఆర్‌జి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అంబర్పేట్ విశ్వకర్మ సంఘం నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విశ్వకర్మీయులు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అంతకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ్‌కుమార్ గౌడ్, బి.పద్మా, మాజీ కార్పొరేటర్ పులి జగన్, బిఆర్ఎస్ నాయకులు లవంగం ఆంజనేయులు, బిజెపి అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు దాసోజు నాగభూషణంచారి, అంబర్పేట్ డివిజన్ విశ్వకర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాంచందర్‌కు అబ్దుల్ కలాం హ్యుమానిటేరియన్ అవార్డు ప్రదానం





మోతుకూరి రాంచందర్‌ను అవార్డుతో సత్కరిస్తున్న మూర్తి తదితరులు

**సైఫాబాద్, డిసెంబరు 29 ప్రభాతవార్త:** తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.మోతుకూరు రాంచందర్ చేసిన విశేషమైన సేవలకు యాక్ట్ నవ్ సంస్థ ఆదివారం నాడిక్కడ ప్రతిష్టాత్మకమైన డా.ఎ.పి.జె.అబ్దుల్ కలాం అవార్డును ప్రదానం చేసింది. సమాజంలో మానసిక ఆరోగ్యం పెంపుదలకు గత కొన్ని సంవత్సరాలుగా రాంచందర్ విశేషమైన సేవలు చేస్తున్నందుకుగాను డా.ఎపిజె అబ్దుల్ కలాం హుమానిటేరియన్ ఎక్స్‌లెన్స్ అవార్డ్-2024'తో నిర్వహకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ మానవతా రంగంలో సేవలు అందిస్తున్న విశేష కృషి కి నా అంకితాభావానికి నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమన్నారు. ఈ అవార్డ్‌ను అందజేసిన యాక్ట్ నవ్ సంస్థ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.మూర్తి, డా.హరిణికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జనవరి 10న శ్రీవైకుంఠ ఏకాదశి మహోత్సవాలు





వైకుంఠ ఏకాదశి మహోత్సవాల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

**చార్మినార్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ చార్మినార్ సమీపంలోని చౌక్ మైదాన్‌ఖాన్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో జనవరి10న శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను నిర్వహించనున్నామని అర్చకులు శృంగారం రమణాచార్యులు, ఆత్రేయాచార్యులు తెలిపారు. పాతబస్తీలో ఆదివారం వారు మాట్లాడుతూ 1961 నుంచి శ్రీ వెంకటేశ్వరస్వామి మందిరంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను జరుపుతున్నామని తెలియజేశారు. 10న తెల్లవారు జామున 3 గంటలకు సుప్రభాతంతో వైకుంఠ మహోత్సవాలు ప్రారంభకానున్నాయని, 6 గంటలకు నేత్రదర్శనం, 6.30 గంటలకు స్వామివారి వైకుంఠ ద్వారదర్శనం, పాతబస్తీలోని పలు ప్రాంతాలలో స్వామివారి పల్లకి ఊరేగింపు తదితర కార్యక్రమాలు జరగనున్నాయని వారు తెలిపారు. జనవరి 12న నమ్మళ్‌వార్ పరమ పద మహోత్సవం, 13న గోదాదేవి కళ్యాణం,15న కరినోము తదితర పూజలు ఉంటాయని వారు వెల్లడించారు. సమావేశంలో మీరాలంమండి శ్రీమహంకాళేశ్వర మందిరం చైర్మన్ గాజుల అంజయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, పోలీస్ శాఖ,వాటర్ వర్క్స్,విద్యుత్ విభాగాల అధికారులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ





పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్, డిసెంబరు 29 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ నాగోల్ ఎస్ఏ డాంగే భవన్లో మోహన్‌నగర్ సిపిఐ సెక్రెటరీ వీ.మల్లేష్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. శతాబ్ది ఉత్సవాలన రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని నాయకులు కోరారు. ఈ నెల 30న నల్గొండలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ బహిరంగ సభకు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైపూర్ కాలనీ సెక్రెటరీ ఎండి.బషీర్, ఉప్పల్ మండల్ కౌన్సిల్ సభ్యులు రాసమల్ల రాజేందర్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**దుండిగల్, డిసెంబరు 29 ప్రభాతవార్త:** వార్షిక మెయింటనెన్స్‌లో భాగంగా బహదూర్‌పల్లి, దొమ్మరపోచంపల్లి-1,2 విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని భౌరంపేట ఏఈ సాయికిరణ్ ఓ ప్రకటనలో తెలిపారు. బహదూర్‌పల్లి సబ్‌స్టేషన్ 11కెవి లక్ష్మీనగర్, 11కెవి ఐడిఏ-1, 11కెవిఐడిఏ-2, 11కెవి వెంకటప్రణీత్‌ఫ్లోరా, 11కెవి ఇందిరమ్మకాలనీ ఫీడర్ల పరిధుల్లోని లక్ష్మీనగర్, సూరారం గ్రామం, విశ్వకర్మకాలనీ, సాయినాథ్ సొసైటీ, బహదూర్‌పల్లి ఎక్స్‌రోడ్స్, జ్యోతిమిల్క్ ఇండస్ట్రీ ఏరియా, సూరారం మెయిన్‌రోడ్, గాయత్రినగర్, అయ్యప్పసొసైటి ప్రాంతాలు, దొమ్మరపోచంపల్లి ఎస్ఎస్-1 11కెవి భౌరంపేట ఫీడర్ పరిధిలోని సారేగూడెం, ల్యాండ్‌మార్క్-3, రాజరాజేశ్వరికాలనీ, శ్రీవేదస్కూల్, వజరవిల్లాస్, క్రీక్‌స్కూల్, కింగ్స్ బార్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, దొమ్మరపోచంపల్లి ఎస్ఎస్-2 11కెవి మిల్లినీయం ఫీడర్ పరిధి మిల్లినీయం ఇండస్ట్రియల్ ఏరియా, ఎస్-2 ఇంజినీరింగ్, వి4 ఇండస్ట్రీస్, ఎస్‌విబికె ఫంక్షన్‌హాల్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంల నుండి సాయంత్రం 5గంల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

**ఫలక్‌నుమా ఫీడర్ పరిధిలో...**

**చార్మినార్, డిసెంబరు 29 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 30వ తేదీ సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు ఫలక్‌నుమా ఫీడర్ పరిధిలోని జహనుమా, గౌస్‌నగర్, ఎన్‌బికుంట, మీరాలం ఫిల్టర్ బెడ్స్, అలీబాగ్, ముస్తాఫానగర్ తోపాటు పలు బస్తీలలో,అలియాబాద్ 11 కెవి ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు, రియాసత్‌నగర్ 11 కెవి ఫీడర్ పరిధిలో 11 నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

# సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

## రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

**సైఫాబాద్, డిసెంబరు 29 ప్రభాతవార్త:** విద్యాశాఖలోని సమగ్ర శిక్షాలో 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు 20 రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం ఎదుట నిరవధికంగా సమ్మె చేస్తున్న ఉద్యోగులను ఆయన కలిసి మద్దతు తెలిపి ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా 19,600 మంది ఉద్యోగులు పాఠశాల విద్య అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. గత ఏడాది సెప్టెంబరు 13వ తేదీన ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకోసం ధర్నా నిర్వహించారని, ఆ ధర్నా శిబిరంలో పాల్గొన్న నాటి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మద్దతు ఇచ్చి తమపార్టీ అధికారంలోకి వస్తే డిమాండ్లు అమలుచేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. 19 రోజులుగా డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న ఉద్యోగులను కనీసం పలకరించకపోవడం అన్యాయమన్నారు. ఉద్యోగులను రెగ్యులరైజ్‌చేయాలని, అప్పటివరకు పే స్కేల్ వర్తింపజేయాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 20 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పదవి విరమణ చేస్తే వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు చెల్లించాలని, ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ ఈ ఉద్యోగులకు కల్పించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఉద్యోగుల విషయంలో సిఎం తక్షణమే జ్యోకం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జెఎసిచైర్మన్ నీల వెంకటేష్, సంఘం నాయకులు కె.శ్రీనివాస్, ఐ.సరిత, నవనీత గౌడ్, రమ్య, రోజా, సరస్వతి పాల్గొన్నారు.

## అవసరం లేని వైద్యంతో ఆరోగ్యాలు పాడుచేసుకుంటున్నారు

### వాస్కులర్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ పీసీ గుప్తా

**హైదరాబాద్, డిసెంబరు 29,ప్రభాతవార్త:** వ్యాధుల పట్ల సరైన అవగాహన లేని చాలామంది యూట్యూబ్ లో వీడియోలు చూసి తమకు లేని వ్యాధిని ఉందని నిర్ధారించుకొని అక్కరలేని వైద్యాలు చేయించుకొని ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని వాస్కులర్ సొసైటీ వరల్డ్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సి గుప్తా అన్నారు. ఆదివారం కొండాపూర్ లో జపాన్ ఇకిగాయ్ సిద్ధాంతాలతో ఏర్పాటుచేసిన డయాబెటిక్ ఫుట్, వాస్కులర్ క్లినిక్ ను ఆయన అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జన్ ఆఫ్ ఇండియా జాతీయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ నితిన్ మోకల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిసి గుప్తా మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న అనేక వీడియోలు చూస్తూ చాలామంది మోసపోతున్నారని వాస్తవాలు ధ్రువీకరించుకోకుండా అక్కరలేని వైద్యాలకు వెళ్తున్నారని ఇది మంచి పరిణామం కాదని అన్నారు. డాక్టర్ నితిన్ మోకల్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం డయాబెటిక్ హబ్ గా మారుతుండడం ఆందోళనకరంగా ఉందని, రోజురోజుకు అన్ని వయసుల్లో డయాబెటిక్ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని ఇది ఆందోళన కలిగించే అంశం అని అన్నారు. ఆహారపు అలవాట్లను మార్చుకోవడంతోపాటు శారీరక వ్యాయామాలు చేయడం వల్ల డయాబెటిక్ నుంచి కాపాడుకోవచ్చునని అన్నారు. ఇకిగాయ్ వైద్యులు విశ్వనాథ్ ఆత్రేయపురపు, మణి కాంత్ కారుమూరి మాట్లాడుతూ జపాన్ లో ఎక్కువగా విశ్వసించే ఇకిగాయ్ సిద్ధాంతాలతో తమ వైద్య చికిత్సలు ఉంటాయని అన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

**ఉప్పల్, డిసెంబరు 29 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శంకరానంద కళా క్షేత్ర శిష్య బృందం ఆధ్వర్యంలో నృత్యోపహార నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పాంజలి, గనేశ్వందనా, దారువర్ణం, మరకత మణిమయ, తిల్లాన భజన తదితర అంశాలను కళాకారులు జేశిత, శ్రేయ, ఆరాధ్య, సమన్వి, కృష్ణ గాయత్రి, శ్రద్ద, మేధా, నిహారిక, శాన్వి, శ్రీయుక్త, తార, దృవి తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

## కుమ్మరి సంఘం క్యాలెండర్ అవిష్కరణ

**ఉప్పల్, డిసెంబరు 29 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ బీరప్పగడ్డ కుమ్మరి సంఘం కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుమ్మరి కులస్థుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే కొత్త భవనం నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు కొక్కొండ జగన్, బింగి శ్రీనివాస్, మర్క శ్రీను, శ్యామ్, బీరప్పగడ్డ కుమ్మరి సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భానుచందర్, కోశాధికారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బీరప్పగడ్డ కుమ్మరి సంఘం క్యాలెండర్ అవిష్కరిస్తున్న బన్నాల గీతప్రవీణ్





నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్నూరు కాపు నేతలు

## మున్నూరు కాపులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

**తార్నాక, డిసెంబరు 29 ప్రభాతవార్త:** మున్నూరు కాపులు అన్ని రంగాల్లోనూ రాణించాలని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు ఫౌండర్ ట్రస్టీ కుమారుడు రాఘవేందర్‌రావు పేర్కొన్నారు. లాలాపేట్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను కంటెస్టెడ్ కార్పొరేటర్ ఆదం సంతోష్‌కుమార్, జాతీయ మెజీషియన్ సామల వేణు, మాజీకార్పొరేటర్ ఆదం విజయ్‌కుమార్, అధ్యక్షుడు చిలుక శ్రీనివాసులు కులస్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దదువై రాఘవేందర్ రావు మాట్లాడుతూ మన వారు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతోనే మున్నూరు కాపు విద్యార్థి ట్రస్ట్‌బోర్డు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లాలాపేట్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిలుక శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మీసాల శ్రీనివాస్, కోషాధికారి కొండమడుగు నాగరాజు, ఉపాధ్యక్షులు చింతల కృష్ణస్వామి, చిలుకూరి వెంకటర్ రావు,సేవెల్లి వెంకటయ్య, గర్షమోహన్, మాడ ప్రమోద్‌కుమార్, సలహాదారులు గుండం పాండు రంగం, కార్యదర్శులు చెలిమెల రాజు, పొట్ల చెరువు ముత్యాలు, పార్వతి పరమేశ్, సప్పిడి వెంకటేష్, ఆకులు లక్ష్మినారాయణతో పాటు పలువురు సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**నాచారం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్‌విబిఎస్ భవనంలో బిజెపి సీనియర్ నాయకులు రాగిరి మోహన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కేలండర్ ను సీనియర్ సిటిజన్స్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రాగిరి మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేలండర్ ఆవిష్కరణ పండుగ వాతావరణం లో జరిగిందన్నారు. సీనియర్ సిటిజన్స్ అభివృద్ధి సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, పోగుల వెంకటరమణారెడ్డి, ఎంవీ ప్రేమ్ కుమార్ అధ్యక్షుడు, పడాల సాయిబాబా ప్రధాన కార్యదర్శి, వి నాగేశ్వర్, ఆర్ ఎల్లేష్, జి యాదగిరి, ఎల్ సత్యనారాయణ, ఎస్. పోచయ్య, టి. ఆంజనేయులు, జి. సావిత్రి, వి సువర్ణ, ఇ యాదయ్య, నగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ సిటిజన్స్ నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మోహన్‌రెడ్డి

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

**నిజాంపేట్, డిసెంబరు 29, ప్రభాతవార్త** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 1లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ నీకోసం జీవిస్తే నీలోనే నిలిచి పోతావు అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచి పోతావు అనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాటలే తనకు స్ఫూర్తి అని అన్నారు. నేడు మహిళలకు అందుతున్న రిజర్వేషన్లు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సాధ్యమైందని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో దూరదృష్టితో రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించగలిగామన్నారు. మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారికి సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. డాక్టర్ అంబేద్కర్ విగ్రహ దాత మేకల నగేష్ అభినందనీయుడు అన్నారు. పలు ప్రాంతాల్లో మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడని నాగేష్‌ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ఆవుల పావని, బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ రంగ రాయ ప్రసాద్, బాచుపల్లి సిఐ ఉపేందర్ యాదవ్, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, కార్పొరేటర్ గాజుల సుజాత,నాయకులు చంద్రగిరి సతీష్, సాంబశివారెడ్డి, బిక్షపతి, అరిగే ముత్యాలు ముదిరాజ్, జలగం చంద్రయ్య, మేడ రామనర్సయ్య, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కుంటపల్లి రమేష్, అధ్యక్షులు దాసరి మల్లేష్, ఉపాధ్యక్షులు మూరకొండ మధు, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దాదిమాల సూరి, దేవరాయ యాదగిరి, దేవరాయ మల్లేష్ పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ టోల్ లీజు అక్రమాలపై విచారణ జరిపించాలి



మాట్లాడుతున్న యుగేందర్‌గౌడ్

**సైఫాబాద్, డిసెంబరు 29 ప్రభాతవార్త:** ఫార్ములా ఈ రేస్ మాత్రమే కాదు ఓఆర్ఆర్ టోల్ లీజుపైనా విచారణ చేయాలని, ఐఆర్‌బి ఇన్‌ఫ్రా సంస్థకు 30 ఏళ్లు కట్టబెట్టింది కూడా ఒక పెద్ద స్కామేనని, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా కోట్ల రూపాయలు గోల్‌మాల్ చేసిన బిఆర్ఎస్ నేత కెటిఆర్‌పై ఎసిబి, ఈడి కేసులు నమోదు చేసి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనుమానస్పద క్విడ్ ప్రోకో లావాదేవిలు, ప్రభుత్వ కార్యాలయ దుర్వినియోగం, మౌలిక సదుపాయాల ఒప్పందాలకు సంబంధించి ఆర్థిక అక్రమాలు జరిగాయని జెఎసి చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ 27వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం 30 సంవత్సరాలపాటు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)ని నిర్వహించడం కోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలపర్స్ (ఐఆర్‌బి) లీజుకు ఇచ్చిందన్నారు. కాగా కొంతకాలం తరువాత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ 25 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్‌లను కొనుగోలు చేసి బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చిందని వీటిని పార్టీ ఎన్‌క్యాష్ చేసుకుం దని ఆయన ఆరోపించారు. అలాగే గత ప్రభుత్వం వరంగల్‌లోని కైటెక్స్ గార్మెంట్స్‌లో 15 కోట్ల విలు వైన ఎలక్టోరల్ బాండ్‌లను కొనుగోలు చేసిందని, రంగారెడ్డి జిల్లాలో 2వ యూనిట్‌ను స్థాపించిన తరువాత 10 కోట్ల విలువైన బాండ్‌లను కొనుగోలు చేసి పార్టీ క్యాష్ చేసుకుందన్నారు. ఈ లావాదేవిలు ప్రజలు విశ్వాసం, పారదర్శకత నైతిక సుత్రాలను ఉల్లంఘించడమేనని అంతేకాకుండా ప్రభుత్వ కార్యాలయ సమ గ్రతను దెబ్బతీశాయన్నారు.ఈ విషయాలపై శనివారం రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల సెక్రటరీలకు ఫిర్యాదు చేయడం జరిగిందని యుగేందర్‌గౌడ్ తెలిపారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌గుప్తా, ధీరజ్ రెడ్డి

## కార్మికుల సేవలు వెలకట్టలేనివి : ఉప్పల

**ఎల్.బి.నగర్, డిసెంబరు 29 ప్రభాతవార్త:** పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్కేపురం ఆంజనేయస్వామి దేవాలయంలో ఏఆర్.గుప్త ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు బ్లాంకెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్‌గుప్త, వెంకటేశ్వర్లు, ధీరజ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ రాజయ్య, ఇమ్మడి రమేశ్, సుధాకర్, ఉమ్మడి శివ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ములుగు అధ్యక్షుడిగా తోటకూరి శ్రీకాంత్‌గౌడ్

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్ గౌడభవన్ లో జరిగిన సమావేశంలో ములుగు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులుగా తోటకూరి శ్రీకాంత్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌గౌడ్ చేతుల మీదుగా శ్రీకాంత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లాలోని గౌడ సంఘం కోసం, గౌడల అభివృద్ధి కోసం వారి సమస్యలపై నిరంతరం ఉద్యమిచ్చి పరిష్కరించే దిశగా పనిచేస్తానని శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీల పునరుద్ధరణ కోసం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ లను ఎస్టీలుగా గుర్తించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్, గోపిగాలి వసంత కుమార్ గౌడ్, గడ్డమీది కళ్యాణ్ గౌడ్, ముంజాల బిక్షపతి గౌడ్, గడ్డమీది అనురాధ గౌడ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్ గౌడ్, తాటి సుదర్శన్‌గౌడ్, తీగల లక్ష్మణ్‌గౌడ్, గట్టు రమేష్‌గౌడ్, బత్తిని వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలి

**సైఫాబాద్, డిసెంబరు 29 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలు విరమించుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఆలోచనకు స్వస్తి పలకాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం గురించి పట్టించుకోకుండా కాలయాపన చేస్తే సహించేది లేదని, పెండింగ్‌లో ఉన్న ఫీజుల రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కమిటి అధ్యక్ష, కార్యదర్శులు బోడ అనిల్, మన్నె కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. వచ్చే ఫిబ్రవరి 26, 27 తేదీలలో రాష్ట్ర కమిటీ మహాసభలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## తెలంగాణ ఆటో డీలర్ అసోసియేషన్ ఏర్పాటు



నూతనంగా ఏర్పడిన తెలంగాణ ఆటో డీలర్ అసోసియేషన్

**ముషీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆటో డీలర్ల సమస్యల పరిష్కారం కోసం నూతనంగా తెలంగాణ ఆటో డీలర్ అసోసియేషన్‌ను ఏర్పాటుచేయటం జరిగిందని అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసి) ఛైర్మన్ కౌశల్ సమీర్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనచేస్తూ ఆటో డీలర్ అసోసియేషన్ కేకేసీకి అనుబంధంగా పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులపై పలు యూనియన్ల నుండి కేకేసీలో చేరుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ డీలర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అజీమ్, ప్రధాన కార్యదర్శిగా నారీ సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ అజీజ్, జాయింట్ సెక్రటరీగా కమిసెట్టి యాదయ్య, ఉపాధ్యక్షులుగా సయ్యద్ మోయిన్, సహాయ కార్యదర్శిగా మహ్మద్‌ఆయుబ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహ్మద్‌ఆసిఫ్, మహ్మద రషీద్‌ను ఎన్నుకోవటం జరిగిందని వివరించారు. ఈ నియమక ప్రతిపాదనను కేకేసీ జాతీయ ఛైర్మన్ డాక్టర్ ఉదిత్‌రాజ్ ఆమోదించారని, కాంగ్రెస్ పార్టీ, కేకేసీ బలోపేతం కోసం అసోసియేషన్ నేతలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేకేసీ రాష్ట్ర ప్రధా కార్యదర్శి పింగిలి సంపత్‌రెడ్డి, ఆటో విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ పాల్గొన్నారు.

## బిఎంఎస్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రకాశ్ బాబు

**హైదరాబాద్, డిసెంబరు 29,ప్రభాతవార్త:** భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) హైద్రాబాద్ జిల్లా కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా కె.ప్రకాశ్ బాబు నియమితులయ్యారు. ఈఎస్ఐసి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సనత్‌నగర్ నర్సింగ్ ఆఫీసర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీగా పని చేస్తున్న ప్రకాశ్ బాబును భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి ఆల్ ఇండియా బిఎంఎస్ ఉపాధ్యక్షులు ఎస్.మల్లేశం, ఏ.చెన్నకేశవరావుల ఆధ్వర్యంలో బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంలో ఈ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## జనవరిలో ఓబన్న జయంతి వేడుకలు

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబరు 29, ప్రభాతవార్త :** ఫతేనగర్‌లో వడ్డెర సంఘం, మధు ఆధ్వర్యంలో ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న సంస్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వనభోజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంఘం సభ్యులను రమేష్ అభినందించారు. ఓబన్న జయంతి వేడుకలను జనవరిలో నిర్వహించినున్నట్టు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాగర్ కృష్ణ, జనరల్ సెక్రటరీ దశరథ, బత్తుల లచ్చన్న, లక్ష్మయ్య, కుక్కల రమేష్, అయ్యాజ్, క్యాషియర్ రాజు, శ్రీనివాస్ రాజు గిరి, మద్దూరి రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబరు29, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ అన్నారు. 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్లో డ్రైనేజీ వాటర్, మంజీర వాటర్ పొంగి రోడ్ల మీదకు వచ్చి సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్పొరేటర్ ఆదివారం కాలనీలో పర్యటించి డ్రైనేజీ సమస్య గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఇండ్లలోని మంజీరా వాటర్ పైప్ లైన్లకు ఆన్ ఆఫ్ లివర్ అమర్చి త్రాగునీరు వృధాగా పోకుండా చూడాలని కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, షౌకత్ అలీ మున్నా, అగ్రవాసు, రవీందర్, ప్రభాకర్, అజామ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**యూసుఫ్‌గూడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** యూసుఫ్‌గూడ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ ఆదివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందారు. వివరాలలోకి వెళితే భువనగిరి ప్రాంతానికి చెందిన దోసపాటి బాలరాజు(35) యూసుఫ్‌గూడ బెటాలియన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. అయితే విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ బాలరాజు ఆదివారం తెల్లవారు జామున 2 గంటల ప్రాంతంలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపించి అప్రమత్తమై ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో హార్ట్ ఎటాక్ రావడంతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలరాజు మృతితో స్థానికంగా బెటాలియన్‌లో కుటుంబంలో విశాద ఛాయలు అలుముకున్నాయి.



## కాలనీ సమస్యల పరిష్కారానికై నిధులు కేటాయించాలని ఎంపీకి వినతి

**నర్సాపూర్ డిసెంబర్ 29. ప్రభాతవార్త** :నర్సాపూర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీకి చెందిన బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్ రావును ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ కాలనీ సమస్యలను ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కాలనీ సమస్యల పరిష్కారానికి సుమారు 50లక్షలు నిధులు కావాలని ప్రతిపాదనలను ఎంపీ కి అందజేశారు. ఇందుకు స్పందించిన ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సాధ్యమైనంత మేరకు శ్రీ వెంకటేశ్వర కాలనీ సమస్యల పరిష్కారానికి నిధులు ఇవ్వడానికి కృషి చేస్తానని ఎంపీ హామీఇచ్చారు. కాలనీ సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించేందుకు ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్ తెలిపారు. ఎంపీ ని కలిసిన వారిలో శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్, శంకర్ నాయక్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు అంజిగౌడ్ పాల్గొన్నారు.

## మార్చిలోపు 50 శాతం పిఆర్‌సి ప్రకటించాలి

### పిఆర్‌టియు ఎమ్మెల్సీ అభ్యర్థి : వంగ మహేందర్‌రెడ్డి



క్యాలెండర్ ఆవిష్కరించి సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 29, ప్రభాతవార్త** :కొత్త సంవత్సరం మార్చిలోపు 50 శాతం పిఆర్‌సి ప్రకటించాలని పిఆర్‌టియు నాయకులు పిఆర్‌టియు ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పిఆర్‌టియు భవన్‌లో పిఆర్‌టియు జిల్లా శాఖ క్యాలెంటర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి నాణ్యమైన విద్య విద్యార్థులకు అందాలన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగులంతా మంచి పిఆర్‌సి కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. నాలుగు డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని పెండింగ్ డిఎలు వెంటనే చెల్లించాలన్నారు. సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మెవిరమింపజేసి వెంటనే వారికి మినిమం టైంన స్కేల్ ప్రకటించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సిపిఎస్ పథకాన్ని రద్దు చేసి అందరికీ ఓపిఎస్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర్ శర్మ, పిఆర్‌టియు ప్రతినిధులు విజయశుభాకర్‌రెడ్డి, ఆస లక్ష్మణ్, సురేందర్‌రెడ్డి, సుజాత, పవన్‌కుమార్, వెంకటరాంరెడ్డి, రాజిరెడ్డి, వెంకటేష్, చంద్రారెడ్డి, కె.వి.ఎన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## కష్టజీవులకు అండగా ఎర్రజెండా

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

**మొయినాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** గత వంద సంవత్స రాల నుండి దేశా వ్యాప్తంగా ఉన్న కార్మికులకు, కర్షకులకు కూలీలకు, ప్రతి పేదవాడికి కష్టజీవులకు అండగా ఎర్రజెండా నిలబడిందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె. రామస్వామి అన్నారు, ఆదివారం ఆయన సిపిఐ పార్టీ ఉద్భవించి వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సంద ర్భంగా మొయినాబాద్ మండలంలోని సజ్జన్‌పల్లి గ్రామం తోల్కట్ట, పెద్దమంగళారంలో జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యా క్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరయిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జ కె. రామస్వామి హాజరయ్యారు, మండలం లోని పలుగ్రామాల్లో జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల కాలంలో సురీర్ఘకాలం నుండి సిపిఐ దేశంలోని కష్టజీవుల కోసం పోరాడుతుం దన్నారు, రంగారెడ్డి జిల్లాలో గత 10 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం తోల్కట్ట గ్రామంలో 200వందల పట్టా సర్టిఫికెట్లు ఇప్పించిన ఘనత కమ్యూనిస్టు పార్టీదేనన్నారు, ఈ నెల 30 వతేదిన నల్గొం డలో కార్మిక వర్గ పార్టీ 100 సంవత్సరా పూర్తిచేసుకున్న ఉత్సవాల భహిరంగ సభ ఉంటుందని చలో నల్గొంగా అని పిలుపు నిచ్చారు, సిపిఐ సినియర్ నాయకులు ప్రభులింగం ఎఐటిసి జిల్లా కార్యాదర్శి వడ్ల సత్యనారాయణ, బికేం, జిల్లా అధ్యక్షుడు జై అంజయ్య, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, మొయినాబాద్ మండల కార్యాదర్శి శ్రీను, తధితరులు, యాదగిరి ,యశోద లక్ష్మణ్, బాల్రాజ్ గౌడ్, వెంకటేష్, తూర్పు నర్సింహులు, తధితరులు పాల్గొన్నారు,

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**మొయినాబాద్ డిసెంబర్ 29,ప్రభాతవార్త :** గండిపేట చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం అయిన సంఘటన మొయి నాబాద్ పోలీస్టేషన్‌లో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హిమాయత్‌నగర్ రెవెన్యూలో గండిపేట సరస్సు వెనుక నీటిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని పోలీసులు తెలిపారు, ఇంకా మృతదేహం ఎవరిదని గుర్తుంచలేకపో తున్నామని, బాడి పూర్తిగా ఉబ్బిఉండడంతో గుర్తుపట్టని పరిస్థితిలో ఉందన్నారు, మృతిడి వంటి పై ఉన్న దుస్తుల గుర్తులు తెలియజేశారు, ఎరుపు రంగు చెక్స్ చొక్కా, ఎస్‌వి. గ్రూప్ పేరుతో నేవి బ్లూ కలర్ బనీన్, ఎత్తు 5 లంగులాలు, వయస్సు సుమారు, 40 నుండి 45 మద్యలో ఉంటుందన్నారు, వంటి పై ఎలాంటి గాయాలు లేవు, ఎవరైన ఇట్టి వ్యక్తిని గుర్తుపడితే మొయినాబాద్ పోలీస్టేషన్‌లో సంప్రదించాల్సిం దిగా కోరారు

## ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి

### ఉక్క మద్యంతో పట్టుబడ్డ యువకులు

**మొయినాబాద్ డిసెంబర్ 29,ప్రభాతవార్త :** మొయినాబాద్ మం డలంలోని యేన్కెపల్లి ఓ ఫామ్‌హౌస్‌లో విశ్వసనీయ నమ్మదగిన సమా చారంతో ఎస్‌వోటి పోలీసులు రైడ్ చేయగా అట్టి ఫామ్‌హౌస్‌లో విచ్చల విడిగా ఉక్కా, మధ్యం సేవిస్తు, కొంత మంది వ్యక్తులు పోలీ సులకు పట్టుబడ్డారు, ఎలాంటి అనుమతులు లేకుండా ఆల్కహాల్, హుక్కా సేవిస్తున్నారని, తెలిపారు, వెంటనే ఈ యొక్క ఈవెంట్‌ను ఆర్గనైజ్‌చేసిన ఆర్గనైజర్లను, మధ్యం సేవిస్తున్నవారిని అదుపులోకి తీసుకొని అక్కడ ఉన్న హుక్కా, మద్యం బాటీల్లను స్వాదీనం చేసుకు న్నారు, అట్టి వారిపై ఫామ్‌హౌస్ యాజమాన్యం పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు,

## ఎర్రోనిగూడలో ఘనంగా మైసమ్మ బోనాలు

**షాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మండలంలోని ఎర్రోనిగూడ గ్రామంలో మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించుకొని గ్రామ పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యా సాల మధ్య అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సామ ప్రతాప్ రెడ్డి, మల్లారెడ్డి, జైపాల్ రెడ్డి, గురుస్వామి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బూత్ కమిటీ అధ్యక్షున్ని సన్మానిస్తున్న లక్ష్మణ్

## బీజేపీతోనే సుస్థిరపాలన సాధ్యం

**ఆమనగల్లు, డిసెంబర్29, ప్రభాతవార్త:** సుస్థిరపాలన, సమర్ధవంతమైన నాయకత్వం ఉన్నందునే ప్రజలకు భారతీయ జనతా పార్టీ పట్ల ఎనలేని విశ్వాసం పెంపొందిస్తుందని ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలతో దేశం ఎంతో పురోగతి సాధిస్తుందని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రపంచం లోనే భారతదేశాన్ని ఆర్థిక బలమైన శక్తిగా తీర్చిదిద్ది అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. బిజెపి సంస్థాగత ఎన్నిక (2024) కార్యక్రమంలో భాగంగా ఆమనగల్లు మున్సిపాలిటీ సంకటోనిపల్లి (189) బూత్ అధ్యక్షుని ఎన్నికను నిర్వహించారు. కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అధ్యక్షతన బూత్ అధ్యక్షులుగా గజ్జె కేశవులు, ప్రధాన కార్యదర్శి లోడిగ శివలను నియమించారు. ఈసంధర్బంగా కేశవులును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈసంధర్బంగా లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీజేపీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగు తున్నట్లు ఆయన వివరించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నాటికి అన్ని బూత్‌లలో కమిటీలను నియమించి బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులుగా రాము, శ్రీకాంత్, చరణ్, వెంకటేష్, అశోక్, సాయి కిరణ్, మనిదార్, రమేష్, భారత్, అఖిల్‌లను నియ మించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, రవీందరు, శ్రీకాంత్, వెంకటేష్, కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ మందకు పరామర్శ



మంద జగన్నాథ్‌ను పరామర్శిస్తున్న యాదిలాల్

**ఆమనగల్లు, డిసెంబర్29, ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యుడు, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మంద జగన్నాథ్‌ను ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు, కల్వకుర్తి టీడీపీ కన్వీనర్, సీనియర్ న్యాయవాది అండేకార్ యాధిలాల్ పరామర్శించారు. ఇటీవల జగన్నాథ్ తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న యాదిలాల్ ఆస్పత్రికి చేరుకొని జగన్నాథ్ ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. జగన్నాథ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. పరామర్శించిన వారిలో ఆమనగల్లు మాజీ చేనేత సంఘం అధ్యక్షుడు కోట కృష్ణయ్య, రాము గౌడ్ తదితరులు ఉన్నారు.

## మన్మోహన్‌సింగ్‌కు క్రీడాకారుల నివాళి



మన్మోహన్‌సింగ్‌కు నివాళులు అర్పిస్తున్న క్రికెట్ క్రీడాకారులు

**ఆమనగల్లు, డిసెంబర్29, ప్రభాతవార్త:** దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతికి క్రికెట్ క్రీడాకారులు సంతాపం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని మేడిగడ్డ గ్రామంలో జరుగుతున్న ఎంపీఎల్ క్రికెట్ టోర్ని సంధర్బంగా ఆదివారం మ్యాచు ప్రారంభానికి ముందు క్రీడాకారులు వ చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని నివాళులు అర్పించారు. అనంతరం దివంగత మాజీ ప్రధానమంత్రి సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో రమేశ్, నిరంజన్, భాస్కర్, రాజ్‌కుమార్, డీలర్ కృష్ణ, డాక్టర్ సాయిపవన్, తెనాలి, జైరాంనాయక్, రాజ్‌గాంధి, రఘు, పవన్, సంతోష్, ఉమ తదితరులు ఉన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**బొంరాస్‌పేట్, డిసెంబర్29, ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గ కాంగ్రేస్‌పార్టీ ఇంచార్జీ తిరుపతిరెడ్డి అధ్వర్యంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొంరాస్‌పేట్ మండల పరిషత్ కార్యలయంలో నేడు కళ్యాణ లక్ష్మి, షీదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండల పరిధిలోని కాంగ్రేస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన, మహిళా నాయకులు అధికసంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని అయన అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీము బారక్ లబ్దిదారులు పాల్గోని తమ చెక్కులను తీసుకొవాలని నర్సిములుగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## అయ్యప్ప స్వాములు సన్నిదానంలో సీఐ



అయ్యప్ప స్వామి సన్నిదానంలో పాల్గొన్న మేడ్చల్ సీఐ సత్యనారాయణ

**మేడ్చల్, డిసెంబర్ 29. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామంలో అయ్యప్ప స్వాముల సన్నిదానానికి మేడ్చల్ సిఐ సత్యనారాయణ విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కండ్లకోయ మాజీ సర్పంచ్ కందాడి నరేందర్ రెడ్డి, రవీందర్ గౌడ్, నాయకులు కృష్ణ గౌడ్, రాజేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, నాయకులు యాద య్య, రాజు, అరవింద్, గురు స్వాములు వై రాజు, శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ, సాయి, ప్రణయ్, అయ్యప్ప స్వామి మాల దారకులు తదితరులు పాల్గొన్నారు


## కష్టజీవులకు అండగా ఎర్రజెండా

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

**మొయినాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** గత వంద సంవత్స రాల నుండి దేశా వ్యాప్తంగా ఉన్న కార్మికులకు, కర్షకులకు కూలీలకు, ప్రతి పేదవాడికి కష్టజీవులకు అండగా ఎర్రజెండా నిలబడిందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె. రామస్వామి అన్నారు, ఆదివారం ఆయన సిపిఐ పార్టీ ఉద్భవించి వంద సంవత్సరాలు పూర్తిచేసుకున్న సంద ర్భంగా మొయినాబాద్ మండలంలోని సజ్జన్‌పల్లి గ్రామం తోల్కట్ట, పెద్దమంగళారంలో జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యా క్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరయిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జ కె. రామస్వామి హాజరయ్యారు, మండలం లోని పలుగ్రామాల్లో జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల కాలంలో సురీర్ఘకాలం నుండి సిపిఐ దేశంలోని కష్టజీవుల కోసం పోరాడుతుం దన్నారు,


## కన్హా శాంతివనంలో పకృతి అందాలు వీక్షించిన సీఎం



**నందిగామ, డిసెంబర్ 29, ప్రభాతవార్త** నందిగామ మండలం కన్హా శాంతి వనంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ దేశాల నుండి తెచ్చినాటిన మొక్కలు, చెట్లు, ప్రకృతి అందాలను ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక బ్యాటరీ వాహనంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, హార్ట్ ఫుల్ నెస్ అధ్య క్షుడు కమ్లేష్ డీ పటేల్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తో కలిసి తిలకించారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ధ్యాన కేంద్రం, ఆహ్లాదం, ఆరోగ్యం పంచుతూ సర్వరోగ నివా రిణి ని తలపించే పకృతి వనమూలికల చెట్లను తిలకించడమే కాకుండ వాటి ఉపయోగాలను హార్ట్ ఫుల్ నెస్ అధ్యక్షుడు దాజీని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యవంతమైన హార్ట్ ఫుల్ నెస్ అందాలను చూసి ముఖ్యమంత్రి ఆకర్షితులైనట్లు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. తమ అభిమాన నేత సీఎం రేవంత్ రెడ్డి విచ్చేసిన సంద ర్భంగా నియోజకవర్గంలోనీ ఆయా గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు సీఎం అభివాదం చేసి తిరుగు ప్రయాణమయ్యారు. అంతకు ఎముందు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కన్హా శాంతివనాన్ని సందర్శించి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పార్టీల అధ్యక్షుడు జంగ నరసింహులు, హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు తిరు పతి రెడ్డి, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, పాండురంగారెడ్డి, పసుల బుచ్చయ్య, మహబూబ్, కావలి కృష్ణ, జయ సుదర్శన్ గౌడ్, ఎం అంజన్ గౌడ్ ,సి నర్సింలు, బుయ్యని వీరేందర్ ,మంకాల శ్రీశైలం, గుండాల వేణు, నీరటీరవీందర్, ఆకుల జ్ఞానేశ్వర్, ఎన్ రవీందర్ గౌడ్, ధరూర్ సతీష్ పాటిల్, జింకల జంగయ్య, బుగ్గ నర్సింలు, రాజు, సాములయ్య, బుగ్గ శ్రవణ్, కృష్ణ, ఎర్రగారి రమేష్, శివగల్ల సుమన్, ఆవుల శివ, జెనిగ జగన్, వెంకట చారి, ఎర్రోళ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ విద్య ఎంతో ప్రాముఖ్యం



**కొత్తూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**
నేటి ఆధునిక సమాజంలో ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ విద్య ఎంతో ముఖ్యమని దేవేందర్‌యాదవ్, జాండగూడెం సుదర్శన్‌గౌడ్ అన్నారు. ఆదివారం కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలో బోధివర్మ మార్షల్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు మాస్టర్ కరోళ్ల నరసింహా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్టు ప్రధానం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దేవేందర్‌యాదవ్ హాజరయ్యారు. కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమోంటోలు, బెల్టులు, దృవపత్రాలు అందజేశారు. ఫస్ట్ రౌండ్ బ్రౌన్ బెల్ట్ సాధించిన రంగాపూర్ చాణిక్య, కొత్తూర్ దివ్యను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ....కరాటే విద్యార్థులకు ఆత్మరక్షణే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గించి, శారీరక దారుడ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా ఉపయోగపడుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కరాటే వంటి శారీరక విన్యాసాలల్లో పాల్గొనడానికి ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పలు కరాటే విన్యాసాలు ప్రదర్శించి ప్రశంసాలు అందుకున్నారు. అనంతరం వారికి బెల్టులు, దృవపత్రాలు అందజేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు కరాటే ప్రాముఖ్యతను పాఠాలు నేర్పిందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు బ్యాగరి యాదయ్య, ఇందూరి సత్యమ్మ కుమారుడు శ్రీనివాస్, మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్, చిలకమరి నరసింహా, గోవిందునాయక్, భార్గవ్‌గౌడ్, విక్రమ్, మహిళా సంఘం అధ్యక్షురాలు వేదావతి, వైస్ ప్రెసిడెంట్, ప్రభు మాస్టర్, ఇన్స్పక్టర్ ప్రవీణ్, శ్రీశైలం, శ్రీరాములు, రవీందర్ తదితరులు ఉన్నారు.

## బీసీసేన గ్రామ కమిటీ అధ్యక్షులుగా ప్రవీణ్ గౌడ్



నియామక పత్రాన్ని అందజేస్తున్న బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ

**షాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మండలంలోని మాచన్ పల్లి గ్రామంలో బీసీసేన గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులుగా ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మాణిక్యం, నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా కుమార్, కార్యదర్శులుగా నరేష్, రమేష్ గౌడ్, శేఖర్, ముసలయ్య, శివకుమార్, సభ్యులుగా నర్సింలు, కుమార్, శ్రీకాంత్, రాఘ వేందర్, దేవేష్, అంజయ్య, నవీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం బర్క కృష్ణ మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించాలన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ బీసీల హక్కుల సాధనకోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో ఇష్టారాజ్యాంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

### -పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్

**పరిగి రూరల్,డిసెంబర్ 29, ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా యువకులు అత్యుత్సాహం ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులదే బాధ్యత అని తెలిపారు. ఇబ్బంది కలిగించేలా డీజేలు యువకులు మితిమీరిన డ్రైవింగ్ చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని తెలిపారు. ప్రైవేటు ఆస్తులపైనా, వీధి దీపాలపైనా రాళ్లు వేసి అద్దాలు పగుల గొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, వంటివి చేస్తే చర్యలు తీసుకుంటామని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.


## ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి

### ఉక్క మద్యంతో పట్టుబడ్డ యువకులు

**మొయినాబాద్ డిసెంబర్ 29,ప్రభాతవార్త :** మొయినాబాద్ మం డలంలోని యేన్కెపల్లి ఓ ఫామ్‌హౌస్‌లో విశ్వసనీయ నమ్మదగిన సమాచారంతో ఎస్‌వోటి పోలీసులు రైడ్ చేయగా అట్టి ఫామ్‌హౌస్‌లో విచ్చలవిడిగా ఉక్కా, మధ్యం సేవిస్తు, కొంత మంది వ్యక్తులు పోలీ సులకు పట్టుబడ్డారు, ఎలాంటి అనుమతులు లేకుండా ఆల్కహాల్, హుక్కా సేవిస్తున్నారని, తెలిపారు, వెంటనే ఈ యొక్క ఈవెంట్‌ను ఆర్గనైజ్‌చేసిన ఆర్గనైజర్లను, మధ్యం సేవిస్తున్నవారిని అదుపులోకి తీసుకొని అక్కడ ఉన్న హుక్కా, మద్యం బాటీల్లను స్వాదీనం చేసుకు న్నారు, అట్టి వారిపై ఫామ్‌హౌస్ యాజమాన్యం పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు,


## ఎర్రోనిగూడలో ఘనంగా మైసమ్మ బోనాలు

**షాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మండలంలోని ఎర్రోనిగూడ గ్రామంలో మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించుకొని గ్రామ పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యా సాల మధ్య అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షి ంచారు.

## ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో చిన్నారి మృతి

**తలకొండపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామములో ఆటో డ్రైవర్ నిర్లక్షయం తో చిన్నారి పాప మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది .అందుకు సంబందించిన వివరాల ప్రకారం ఎస్సై ఏ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పుష్ప రాజ్ యాదవాసి అతని కుటుంబ సభ్యులతో కలిసి బతుకుదెరువు కోసం పడకల్ గ్రామానికి వచ్చి పాలు పితకడానికి జల్లెల శేఖర్ యాదవ్ దగ్గర పని కుదించుకున్నారు. ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో పాల డబ్బాలను ఆటోలో వేశారు. పుష్ప రాజ్ యాదవాసి కూతురు అయిన ప్రియాన్సీ 11 నెలల చిన్నారి ఆడుకుంటూ ఆటో కిందికి వెళ్ళింది. అది గమనించకుండా డ్రైవర్ ఆటోను ముందుకు తీయడంతో పాప ఆటో కింద పడి రక్త గాయాలు అయినాయి వెంటనే పాప కుటుంబ సభ్యులు కడ్తాలోని గ్రేస్ హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టరు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం చిన్నారి శవాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి తండ్రి యొక్క ఫిర్యాదు మేరకు చిన్నారి మరణానికి కారకుడైన జిన్ కుంట నరేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కార్యకర్త పోతుగంటి మైసయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో హైదరాబాద్ లోని అపోలో హాస్పిటల్ లో కడుపునొప్పి బాధతో చికిత్స తీసుకుంటున్నారు. ఈవిషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా చికిత్స నిమిత్తము 5,000/ఆర్థిక సహాయం మైసయ్య భార్యకు అందజేశారు కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ గారు రంగారెడ్డి జిల్లా జర్నల్ సెక్రెటరీ రవీందర్ యాదవ్ గారు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ గారుమాజీ ఎంపిటిసి పెంటయ్య గారు సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి గారు తలకొండపల్లి టౌన్ ప్రెసిడెంట్ రమేష్ అంజయ్య యువజన కాంగ్రెస్ నాయకులు పోతుగంటి రమేష్ జూలపల్లి శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది..

## కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి రూరల్,డిసెంబర్ 29, ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణం, వివిధ గ్రామాల ప్రజలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కాం గ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిం చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, స్థానిక కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సర్వదోష నివారణ మహాయజ్ఞం



సాయిగీతాశ్రమంలో నిర్వహించిన సర్వదోష నివారణ మహాయజ్ఞంలో మాట్లాడుతున్న సాయికుమార్ బాబా

**మేడ్చల్, డిసెంబర్ 29. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల సాయిగీతాశ్రమంలో ఆదివారం ఆశ్రమ వ్యవస్థాపకులు సాయికుమార్ బాబా ఆధ్వర్యంలో సర్వదోష నివారణ మహాయజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. లోకకళ్యాణం కొరకు వేలాది మంది భక్తులతో ఏక కాలంలో లోక కళ్యాణం కొరకు కొబ్బరికాయలు కొట్టించడం కనుల పండుగగా జరిగింది. మహాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఉద యం ఆశ్రమంలో యజ్ఞం నిర్వహించి మద్యాహ్నం సాయికుమార్ బాబా భక్తులనుద్దేశించి మాట్లాడారు. మనిషి స్వార్థం కోసం తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని కలుషితం చేయడంతో వాతావరణ సమతుల్యత ఏర్పడి విపరీత పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. వాతావరణ కలుషితం చేయడంతో పాటు చెట్లను విపరీతంగా నరికివేయడం, ఖనిజాలని విచ్చల విడిగా వినియోగించడంతో మనిషి జీవితంపై వివరీత ప్రభావం పడింద న్నారు. గడిచిన 5 సంవత్సరాలు గడ్డుకాలంగా మనిషి జీవితం కొనసాగిం దని, కరోన కాలంలో దైవాన్ని స్మరించడం తప్ప ఏవి మనిషిని కాపాడలేకపోయాయని అన్నారు. తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని కాపాడుకుంటూ, ఖనిజాలను విచ్చలవడి వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. వాతావరణానికి అనుగుణంగా జీవించి, సాయంత్రం ఆశ్రమానికి విచ్చేసిన భక్తులతో శాంతి మంత్రం చెప్పించి ప్రపంచ శాంతి కొరకు అందరితో ఒకేసారి కొబ్బరి కాయలు కొట్టించారు. ఈ కార్యక్రమంలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డి, వివిద పీఠాదిపతులు దుర్గాప్రసాద్ స్వామి, నంజవదూత మహా స్వామి, రామానుజ జీయర్ స్వామి, శ్రీధర్ స్వామి, వేదాంత సరస్వతి, మాతా సత్యవాణి, స్థానిక నాయకులు, ప్రజలు, భక్తులు, ఆశ్రమ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**మొయినాబాద్‌డిసెంబర్ 29,ప్రభాతవార్త :** గండిపేట చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం అయిన సంఘటన మొయి నాబాద్ పోలీస్టేషన్‌లో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హిమాయత్‌నగర్ రెవెన్యూలో గండిపేట సరస్సు వెనుక నీటిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని పోలీసులు తెలిపారు, ఇంకా మృతదేహం ఎవరిదని గుర్తుంచలేకపో తున్నామని, బాడి పూర్తిగా ఉబ్బిఉండడంతో గుర్తుపట్టని పరిస్థితిలో ఉందన్నారు, మృతిడి వంటి పై ఉన్న దుస్తుల గుర్తులు తెలియజేశారు, ఎరుపు రంగు చెక్స్ చొక్కా, ఎస్‌వి. గ్రూప్ పేరుతో నేవి బ్లూ కలర్ బనీన్, ఎత్తు 5 లంగులాలు, వయస్సు సుమారు, 40 నుండి 45 మద్యలో ఉంటుందన్నారు, వంటి పై ఎలాంటి గాయాలు లేవు, ఎవరైన ఇట్టి వ్యక్తిని గుర్తుపడితే మొయినాబాద్ పోలీస్టేషన్‌లో సంప్రదించాల్సిం దిగా కోరారు, సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు, 9491039043, 9490617188 సంప్రదించాల్సిందిగా కోరారు.

## చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా చంద్రయ్య


నియామక పత్రాన్ని అందుకుంటున్న ఆడెపు చంద్రయ్య

**చేర్యాల,డిసెంబరు 29,ప్రభాతవార్త** : తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శిగా ఆడెపు చంద్రయ్య ఎన్నికయ్యారు.ఆదివారం హైద్రాబాద్‌లోని హయత్ నగర్ ధనుంజయ్ గార్డెన్‌లో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ చేతుల మీదుగా చంద్రయ్య నియామక పత్రాన్ని అందుకున్నారు.కార్యక్రమంలో జిల్లా సలహాదారులుగోనెకిషన్‌రావు,కార్యవర్గ సభ్యులు సిరిమల్ల రవీందర్,తులసీ దాస్,పట్టణ అధ్యక్షులు దూడము వెంకటేశం,కార్యదర్శి నాగుల వెంకటేశం, ఆడెపు నరేందర్ తదితరులు ఉన్నారు.

## నేడు మెటల్ కుంటలో క్రిస్మస్ పార్టీ వేడుకలు

**న్యాల్‌కల్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఈనెల 30వ తారీఖున మండలంలోని మెటల్‌కుంట గ్రామంలోని మార్టిన్ ఫామ్‌హౌజ్‌లో ప్రతి సంవత్సరంలాగా ఈ సారి సూతం క్రిస్మస్ పార్టీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు గ్రామమాజీ సర్పంచ్, మండల సర్పంచులు ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి పీటర్‌రాజు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి నాయకులు, అధికారులు హాజరవుతున్నట్లు పీటర్ రాజు పేర్కొన్నారు.

## రెడ్డి హాస్టల్‌లో అల్యూమిని మీట్

**-పాల్గొని ప్రసంగించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి**


పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని వెంకటరామారెడ్డి హాస్టల్ (రెడ్డిహాస్టల్)లో ఆదివారం మొదటిమారు అల్యూమిని మీట్ (పూర్వవిద్యార్థుల సమ్మేళనం)లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగాహాజరై మాట్‌నుఉద్దేశించి ప్రసంగి ంచారు. వసతి గృహంలో ఉంటూ ఉన్నత విద్యను అందుకుని ఉన్నత శిఖరాలకు (డాక్టర్లు, ఐఎఎస్, ఐపిఎస్, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, వ్యాపా రులు) చేరుకున్నారని ఎమ్మెల్యే సంజీవరెడ్డి గుర్తు చేసుకున్నారు. సంవత్సరాలు గడిచాక అందరం ఒక చోట కలుసుకోవడం ఆనందంగా ఉందని, గతస్మృతులను నెమరేసుకున్నారు.వేడుకలు నిర్వహించిన హాస్టర్ మేనేజ్‌మెంట్‌కు,హాజరైన పూర్వవిద్యార్థులకుఎమ్మెల్యేకృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ళకై ధరఖాస్తులు చేసుకోండి


వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్

**–పేద ప్రజలకు ఎంపిడిఓ మల్హార్ నాయక్**

**సిర్గాపూర్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి కావస్తోందని, ఇంత వరకు ప్రజా పాలనలలో ధరఖాస్తులు చేసుకోని ఇండ్ల స్థలాలుఉండి ఇల్లు కావాలనుకునే పేదప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలనితమ ఇంటి ముందు నిల్చునిఫోటో దిగాల్సి ఉంట ఉందన్నారు. ఈ నెల31తో సర్వే ముగుస్తుందని ఎంపిడిఓ మల్హార్ నాయక్ సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గత 10 రోజులుగా గ్రామ కారదర్శులు ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సర్వే నిర్వహించారని గుర్తు చేశారు.

## రోడ్డు పనులకోసం రోడ్డెక్కిన విద్యార్థులు


రోడ్డు పనులు చేపట్టాలని నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

**రామచంద్రాపురం, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిట పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో ఆదివారం ఆయా పాఠశాలల విద్యార్థులు ప్లకార్డులు ధరించి రోడ్డెకి నిరసన వ్యక్తం చేశారు. వట్టినాగులపల్లి నుంచి ఉస్మాన్‌నగర్‌ను కలిపే మిస్సింగ్ లింక్ రద్దు నంబరు 152ను పూర్తి చేయాని అధికారులను డిమాండ్ చేస్తూ విద్యార్థులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మూడేళ్ల గడుస్తున్నా రోడ్డు పనులు పూర్తి కావడం లేదని, రహదారిపై గుంతలు పడి అద్వానంగా మారిందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ముప్లా ఇంద్రప్రస్థ, శాంతియా తదితర కాలనీలకు చెందిన 60 మంది విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని రోడ్డును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సాంక్టియా విలాస్‌నుంఇ ఉస్మాన్‌నగర్‌లోని బ్లూ బ్లాక్ స్కూల్ వరకు మరో రహదారిని కూడా పూర్తి కావాలని తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శాసన సభ ఎన్నికల సందర్భంగా రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసినా రోడ్డు పనులు కొనసాగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఉస్మాన్‌నగర్ లోని పాఠశాల విద్యార్థులు, ఆయా కాలనీలకు చెందిన ప్రజలు ప్రభుత్వ అధికారులకు, తెల్లాపూర్ మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రాలు అందించారు.

## మోతిమాత ఆలయ నూతన కమిటి నియామకం

**-కమిటిని సన్మానించిన బంజారా నాయకులు**

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లి తండాలో కొలువున్న మోతి మాత జాతరను పురస్కరించుకుని ఆదివారం ఆలయ కమిటిని ఎన్నుకున్నారు. ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులుగా కిషన్‌రావు పవార్, కమిటి అధ్యక్షులుగా కేషు సింగ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శిగా పవన్‌రాథోడ్, అసోసియేట్ అధ్యక్షులుగా శంకర్ పవార్, ఉపాధ్యక్షులుగా నారాయణ జాదవ్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటిని టీబీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసీరామ్ రాథోడ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కారయదర్శి అర్జున్ చవాన్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుకారామ్ చౌహాన్, గౌరవ అధ్యక్షులు హీరు రాథోడ్, కోశాధికారి దళ్‌సింగ్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రు రాథోడ్, నాణుసింగ్ రాథోడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జైసింగ్ చవాన్‌లతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు గోపాల్, ఉమేష్, లాల్‌రాథోడ్, ఖీరు, హరి, రాంశెట్టి, చందా జాదవ్, దేవిదాస్ జాదవ్, శేఖర్, గోపాల్ జాదవ్, లింబాజీ, రాజు, చందర్, గోవింద్ రాథోడ్, సంజు పవార్, వాచు నాయక్, ధర్మ్మ, జితేందర్, చంర్, తేజు నాయక్, ఏషు డీలర్, కన్ను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణసేవా సంఘం అభివృద్ధికి కృషి

**బ్రాహ్మణసేవా సంఘం అధ్యక్షులు దేశపతి శంకర్ శర్మ**

**రాయపోల్,డిసెంబరు29 ప్రభాతవార్త :** గజ్వేల్‌లోని శ్రీప్రసన్నంజనేయస్వామి దేవాలయంలో గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణసేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణసేవా సంఘం నూతన అధ్యక్షులుగా దేశపతిశంకర్ శర్మ,ఉపాధ్యక్షులుగావిశ్వేశ్వరరావు,రాయపోల్ వెంకటేశ్వర శర్మ,ప్రధానకార్యదర్శిగారేవల్లి రవీందర్‌రావు,సహాయ కార్యదర్శులుగా కొడకండ్లరామదత్తు శర్మ,నల్లదీగా వరదాచార్యులు,కోశధికారిగా విరాల కృష్ణ మూర్తిశర్మలు ఎన్నికయ్యారు.అలాగే యువ పరిషత్ అధ్యక్షులుగా విరాల సాయి కృష్ణశర్మ,కార్యదర్శిగానందగిరి శ్యాంప్రసాద్ శర్మ,కోశాధికారిగా మాము రాల రాఘవేందర్‌రావు,ఉపాధ్యక్షులుగా కొడకండ్ల శివకుమార్‌శర్మ,దేశాయి కార్తీక్ శర్మలు ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా శంకర్‌శర్మ మాట్లా డుతూ.. బ్రాహ్మణ సేవాసంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార ్యక్రమంలో విరాల నరసింహారావు, జాలిగామసుధాకర్‌రావు, బెజుగామ నాగే ందర్‌రావు ,రేవల్లిజీతేందర్ రావు,బండారు రాంప్రసాద్‌రావు, హన్మంత రావు, చాడ నందబాలశర్మ,శేషంశ్రీనివాసచార్యులు,విరాల శ్రీనివాస శర్మ పాల్గొన్నారు


గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణసేవా సంఘం నూతన కార్యవర్గం
బ్రాహ్మణసేవా సంఘం అభివృద్ధికి కృషి

## రోడ్డు ప్రమాదంలో గుర్తు వ్యక్తి మృతి

**జహీరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఆదివారం ఉదయం చిరాగ్‌పల్లి పోలీస్ ఠాణా పరిధిలోని బూచినెల్లి గ్రామ శివారులో ఓం లాజిస్టిక్ కర్మాగారం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి (30-35 వయసు)ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బలమైన గాయాలకు గురైన వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందాడని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి వివరించారు. రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి నలుపు రంగు ప్యాంటు, గులాబీ రంగు గీతల అంగి, ఎరుపు రంగు బనియన్‌లు దరించి ఉన్నాడన్నారు. మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తిని గుర్తిస్తే 8712656766కు సమాచారం అందించాలని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సూచించారు.

## ఉమ్మడి మండలంలో చిలిపులి


జాతీయ రహదారిపై 8గంటలకు పొగమంచు దృశ్యం

**పుల్‌కల్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని మండల కేంద్రమైన చౌటకూరులో ఉష్ణోగ్రతలు పడిపోతూ చలి తీవ్రతకు జనాలు అవస్థలు పడుతున్నారు. ఇండ్ల గడప దాటాలంటే ప్రజలు ఒకిటికి రెండుసార్లుఆలోచిస్తున్నారు. అత్యవసరమైతేకాని ప్రజలు గడప దాటలేక పోతున్నారు. జాతీయ రహదారి 161పై ఉదయం 8గంటల దాటినా పొగ మంచు అల్లుకుని ఉండటంతో వాహచచోదకులు ప్రయాణాన్ని ప్రాణాలను అరి చేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. గ్రామాల్లోని ప్రజలు కుంపటిలు ఏర్పాటు చేసుకుని చలి నుంచి ప్రజలు దాటుకుంటున్నారు.

## పేదలకు నిత్యావసరాల సరుకుల పంపిణీ


.నిత్యావసారాల సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**హుస్నాబాద్‌రూరల్,డిసెంబరు29,ప్రభాతవార్త:**క్రిస్మస్,నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం రోజున పట్టణంలోని కెబి కాలనీలో పాస్టర్ ప్రదీప్ కుమార్, ప్రేమ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో కాలనీకి చెందిన 25 మంది నిరుపేద వింతతువులు,వృద్ధ మహిళలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతీ ఏటా తమ సంఘం నుండి క్రస్మస్,నూతన సంవత్సరాలకు ఇలాంటి సామాజిక కార్య క్రమాలు నిర్వహిస్తామన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోజీవరత్నం,గడిపెసింగరి,పౌలు,డేవిడ్,పులిమణమ్మ, ప్రసాద్‌తో పాటు ఉన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



**గజ్వేల్ టౌన్, డిసెంబరు 29 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గొడుగు శివకుమార్ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న అతనితో పాటు పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.18వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శిగరమైన నాగరాజు, గొడుగు స్వామి, గౌటి మహేష్, గణపురం స్వామి, శివలింగు బాలరాజు, సిరిమిళ్ల కృష్ణ, దువ్వాల నాగరాజు, వేముల అనిల్, గూడూరి ప్రవీణ్, మహ్మద్ అజారుద్దీన్, బండ్ల యాదగిరి, మాడుగురి రాజు, కుంటి రమేష్, గంభీరావుపేట్ సంజీవ్, డాకూరి రాజు, తాటి కనకయ్య, ముంగిసపల్లి శ్రీకాంత్, మహ్మద్ షాదుల్ ు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయం వద్ద పారిశుద్ధ్య పనులు

**జగదేవ్‌పూర్, డిసెంబరు 29 (ప్రభాతవార్త):**జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపంలో వెలసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద జగదేవ్‌పూర్ మండల పంచాయతీ అధికారి ఎండి.ఖాజామొయినొద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ పరిసరాల చుట్టూ ప్లాస్టిక్ వ్యర్థాలను, రోడ్లను మండలంలోని వివిధ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ అమ్మవారి జాతర సమీపిస్తున్నందున భక్తులకు ఎలాంటి అపరిశుభ్ర వాతావరణం నెలకొనకుండా శుభ్రం చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, రాజగోపాల్, సాయిబాబా, రవి, ఐలయ్య, నవీన్, ప్రశాంత్, మల్లేశం పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**-సిఐటియు మండల నాయకుడు వెంకటచారి**


: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

**గజ్వేల్, డిసెంబరు 29 (ప్రభాతవార్త):** హమాలి కార్మికుల కొరకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన సిద్దిపేట కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు హమాలి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకుడు వెంకటచారి పిలుపునిచ్చారు. ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామ హమాలీ కార్మికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికులు పని చేసే సమయంలో అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, కార్మికులకు గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, ఈఎస్ఐ, పిఎఫ్ తదితర సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హమాలీ కార్మికులను గుర్తించి వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని కోరారు.

## గంజాయి విక్రయిస్తున్న నిందితుల అరెస్ట్

**మర్కుక్, డిసెంబరు 28 (ప్రభాతవార్త):**మండల పరిధిలోని పాములపర్తి గ్రామ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ దామోదర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... ములుగు మండలకేంద్రానికి చెందిన సురేష్, మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన పిట్ల గణేష్, తునికిబొల్లారంకు చెందిన బండి ప్రణీత్‌గౌడ్, వంగల మణికాంత్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మోర్సువల్లి గ్రామానికి చెందిన బడుగు కళ్యాణ్, జి.కృష్ణలు 130 గ్రాముల గంజాయిని విక్రయిస్తుండగా మర్కుక్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఫొటో రైటప్:5.హన్మంతాపూర్‌లో గ్రామ దేవతల జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ తదితరులు

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్



**నర్సాపూర్ డిసెంబర్ 29. ప్రభాతవార్త** : నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు హన్మంతాపూర్ లో నిర్వహించనున్న గ్రామ దేవతల జాతర ఉత్సవాల ఏర్పాట్లను ఆదివారం నాడు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురు స్వామి దుర్గప్ప గారి అశోక్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణమంతా పరిశుభ్రము చేయలన్నారు. ఈ జాతర ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ సూచించారు. ఈ మేరకు గ్రామ దేవతల ఉత్సవాల ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని జాతర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ దేవతల జాతర ఉత్సవాల గ్రామస్తులు శాంతియుతంగా ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


దుద్దెడలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొండపాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదిహేను సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2008-09 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వవిద్యార్థులు అదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత మిత్రులందరు కలవడంతో ఒకరికొకరు ప్రేమ పూర్వకంగా పలకరించుకొని ఆత్మీయంగా రోజంత సంతోషంగా గడిపారు, పాత జ్ఞాపకాలను నేమరువేసుకుంటు అనందించారు. కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరి కొంతమంది వ్యాపారాలు, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న 15 సంవత్సరాల తరా ్వత తొలిసారిగా అందరం కలుసుకొవడం సంతోషంగా ఉందని అనందం వ్యక్తం చేశారు. ఆత్మీయ పలకరింపుతో, అనందోత్సహతో రోజంత సంతోషంగా గడిపారు. వారికి చదువు నేర్పిన గురువులనుశాలువాలతో ఘనంగా సన్మానించి, మెమొంటోలు అందించి గౌరవించారు.

ఈ సందర్భంగాఉపాధ్యాయులుమాట్లాడుతూ తాము చదువు నేర్పిన విద్యార్థులు ఉన్నత స్థాయి ఉద్యో గాల్లో, వ్యాపార, విద్య, వివిధ రంగాల్లో స్థిరపడి సన్మార్గంలో నడవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను విద్య నేర్పి వారిని సన్మార్గంలో నడిపించడానికి కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహబుబ్ అలీ, విజయ భాస్కర్, బాల శ్రీను, కిషన్, రహీం, మానయ్య, చంద్రశేఖర్, బాల ప్రసాద్, పూలమ్మ, ఉమా రాణి, అనిత,అరుణోదయ్‌తో పాటు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మఠం బిక్షపతి


మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మాజీ చైర్మన్ మఠం బిక్షపతి

**చౌటకూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివంపేట గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర మాజీ కార్పోరేషన్ చైర్మన్‌మఠం బిక్షపతి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మాజీ చైర్మన బిక్షపతిని ఆలయ అర్చకులు ఆలమ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మఠం బిక్షపతిని స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు.

## నిరుపేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ : కౌన్సిలర్


చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**హుస్నాబాద్‌రూరల్,డిసెంబరు29,ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబాలకు వరం సిఎంరిలీఫ్‌ఫండ్‌అనికౌన్సిలర్లు కోమటి స్వర్ణలత సత్య నారాయణ,పున్న లావణ్య సదిలు అన్నారు.ఆదివారం రోజున పట్ట ణానికి చెందిన పలు వార్డులకు చెందిన ప్రజలు గతంలో అనారోగ్యానికి గురై ప్రయివేట్ ఆసుపత్రిలోచికిత్స పొంది అయిన ఖర్చులను ముఖ్య మంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరు అనారోగ్యానికి గురైనా మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుటుంబ పెద్దలా అండగా నిలుస్తున్నారన్నారు. నియోజకవర్గంలోనిప్రజలందరూముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగంచేసుకోవాలన్నారు.నిరుపేద కుటుంబాలకు చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేయదన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్,నాయకులు బూరుగుకిష్టస్వామి,కేశవేయినరమేష్, రమాదేవి,రమ,విక్రమ్, కమలవ్వ, రవిందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను దరఖాస్తుల సూపర్ చెకింగ్


ఇందిరమ్మ సర్వేలో వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్

**హుస్నాబాద్‌టౌన్,డిసెంబరు29,ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సర్వేయర్లు పూర్తి చేశారని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ తెలిపారు. ఆదివారం రోజున ఆయన మాట్లాడుతూ సర్వేయర్లు పూర్తి చేసిన సర్వే ఆధారంగా నిజమైన లబ్దిదారులకు ఇండ్లు మంజూరు చేయాలనే ఉద్దేశంతో దరఖాస్తు దారుల ఇండ్లను సూపర్ చెకింగ్ (రీవెరిఫికేషన్) చేసినట్లు వివరించారు.

## ఆలయ నిర్మాణానికి 1 లక్ష శెట్కార్ విరాళం


బసవేశ్వర ఆలయ నిర్మాణానికి విరాళం అందచేస్తున్న మహేష్ శెట్కార్

**నాగల్‌గిద్ద,డిసెంబరు29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మావినెల్లిలో మహాత్మా చెన్న బసవేశ్వర ఆలయ నిర్మాణానికి నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మహేష్ శెట్కార్ ఆదివారం 1 లక్ష రూపాయలను విరాళంగా అందచేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహేష్ శెట్కార్ ఆలయ నిర్మాణ కమిటి బాధ్యులకు 1లక్ష 11వేల రూపాయలనువిరాళంగాఅందచేసి అందరితో శభాష్ అనిపించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి బాధ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆలయ పునరుద్ధరణ పనులను పరిశీలించిన పీఠాధిపతి


హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పీఠాధిపతి

**పాపన్నపేట,డిసెంబరు29,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్న పేటలో హనుమన్ ప్రధాన ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా కొన సాగుతున్న పులను ఆలయ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మహేశ్వర శర్మ సిద్దాంతి స్వామి పరిశీలించారు. భక్తుల సహకారంలో శిథిలావస్థకు చేరుకున్న హనుమాన్ ఆలయాన్ని పునరుద్దరించే పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఆలయ పునరుద్దరణ పనులు పూర్తిచేసి విగ్రహ ప్రతిష్టాపన చేపట్టాలని ఆలయకమిటి బాధ్యులకు పీఠాధిపతి సూచించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి బాధ్యులు పీఠాధిపతిని సన్మానించి ఆశీర్వచాలను అందుకున్నారు. కార్యక్రమంలో చీకోడ్ సొసైటి చైర్మన్ దత్తు, ఆలయ కమిటి బాధ్యులు కిషన్‌రెడ్డి, రాములు, విఠలేశ్వర్ పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసరాల సరుకుల పంపిణీ

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు29, ప్రభాతవార్త:**క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం రోజున పట్టణంలోని కెబి కాలనీలో పాస్టర్ ప్రదీప్ కుమార్, ప్రేమ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో కాలనీకి చెందిన 25 మంది నిరుపేద వింతతువులు,వృద్ధ మహిళలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతీ ఏటా తమ సంఘం నుండి క్రస్మస్,నూతన సంవత్సరాలకు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో జీవరత్నం,గడిపెసింగరి,పౌలు,డేవిడ్,పులి మణమ్మ,ప్రసాద్‌తో పాటు ఉన్నారు.